క్లుప్తంగా

వృథాగా తాగునీరు



రోడ్డుపై వృథాగా పోతున్న తాగునీరు

టెక్కలి: స్థానిక పాత జాతీయ రహదారిలో సోగ్గాడిపేట వద్ద మంచినీటి పైపులు పగిలి పోవడంతో నీరు వృథాగా పోతోంది. బుధ వారం ఉదయం పైపులు పగిలిపోయాయని, తక్షణమే సిబ్బంది స్పందించి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన డిగ్రీ విద్యార్థిని శాషనపురి కరిష్మా ఇటీవల మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబానికి పట్టణా నికి చెందిన అభయం యువజన సంఘం ఆధ్వ ర్యంలో ఈశ్వర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత వకుళాభ రణం ఈశ్వరరావు ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరు కులు, రెండో కుమార్తెకు అవసరమైన నోట్ పుస్తకాలను బుధవారం అందజేశారు. కార్యక్ర మంలో వార్డు సభ్యురాలు డి.మోహిని, సేవా సంఘం సభ్యులు డి.శ్రీనివాస్, ఎస్.సింహాచ లం, ఎ.వీరభద్రం, డి.శ్రీను, వై.వైకుంఠరావు, బి.నాగేశ్వరరావు, నారాయణ, నాగమణి, సం తోష్, వెంకటరమణ, డిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని నీలావు ట్టుగ గ్రామానికి చెందిన మజ్జి సంతోషి అనే యువతి కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధప డుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతోంది. దీంతో వైద్యం ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ క్లబ్ సభ్యులు బుధవారం రూ.12,000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దక్కత కామేశ్వ రరావు, వెంకటేష్, జ్ఞానేశ్వరరావు, నరేంద్ర, దుర్గాప్రసాద్, తేజ, రాజు, జోగారావు, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.


వీర గున్నమ్మ ఆడియో ఆవిష్కరణ



ఆడియోతో పాటు ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

టెక్కలి: స్థానిక బీఎస్ అండ్ జేఆర్ కళాశాలలో వీర గున్నమ్మ సినిమా ఆడియో ఆవిష్కరణతో పాటు ప్రత్యేక సంచికలను బుధవారం ఆవిష్క రించారు. కార్యక్రమంలో టెక్కలి ఎంపీపీ ఎ.స రోజనమ్మ, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కి షోర్, ప్రజా చైతన్య కళా సమితి సభ్యుడు డి.ఎ. స్టాలిన్, బీజేపీ నాయకుడు హెచ్.ఉదయ్ భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు ఎన్.ష ణ్ముఖరావు, కె.ఎల్లయ్య, వై.గోపి, ఎ.షణ్ముఖ రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బగాది హరి, నటుడు ఎల్.వి.చలం, సూధన్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న నర్తు రామారావు దంపతులు

కంచిలి: మండలానికి చెందిన పలువురు యాచకులు, అభాగ్యులకు రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామా రావు, చామంతి దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక రాధాకృష్ణ ఆలయం ఆవర ణలో బుధవారం సాయంత్రం పంపిణీ చేప ట్టారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు, స్థానిక నేత గణప సోమేశ్వరరావు, నర్తు శివాజీ పాల్గొన్నారు.

సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: మహిళా సంఘాలు ప్రభుత్వ సం క్షేమ పథకాలను వినియోగించుకొని ఆర్థికాభి వృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సూచించారు. స్థానిక మున్సి పల్ కార్యాలయం ఆవరణలో స్వయం సం ఘాల సభ్యులతో మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ, రుణ మాఫీ వంటి పథకాల నుంచి ఆర్థికస్వావలంబన పొందాలన్నారు. బ్యాంకు రుణాలను సకాలం లో చెల్లిస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. కార్యక్రమంలో మెప్మా సీఈవో బాలరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మురిపించన్

- కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ

సోంపేట: రాష్ట్రంలో పింఛన్ల సొమ్ము పెంచడంతో ముందే పండగ వాతావరణం కనిపిస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛా పురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయి రాజ్ అన్నారు. మండలంలోని మాకన్నపురం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను బుధ వారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, బూత్ కమిటీ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కవిటి: రాష్ట్రంలోని ప్రతీ పేదవాడి గుండెల్లో సంక్షేమా నికి చిరునామాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని పిరియా సాయిరాజ్ అన్నారు. మం డలానికి జనవరిలో మంజూరైన కొత్త పింఛన్ల పం



టెక్కలి: తిర్లంగిలో ఆనందం వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు

పిణీని బుధవారం ప్రారంభించారు. రెండేళ్ల పాటు కరోనా కారణంగా ఆర్థిక సవాళ్లు ఎదురైనప్పటికీ సం క్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతోందన్నారు. కార్యక్ర మంలో ఏపీ జీఅండ్‌బీ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి,



మందస: లక్ష్మీపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ కడియాల పద్మ, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దువ్వు కృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్య క్షుడు పూడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: మండలంలోని తిర్లంగి గ్రామ సచివాలయం



కవిటి: పింఛన్లు పంపిణీ చేస్తున్న పిరియా సాయిరాజ్ తదితరులు

పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

మందస: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పని నాయకుడని ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, ఎంపీటీసీ సవర ఢిల్లేశ్వరి అన్నారు. మండలంలోని కొండలోగాంతో పాటు పలు పంచాయతీల్లో కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సవర రోజా, సవర నవిత, మామిడి సింహాద్రి, సవర సుధాకర్, సచివాలయం కన్వీనర్ అడతాల మనోజ్‌కుమార్, పార్టీ నాయకులు సవర బాలకృష్ణ, ఢిల్లేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస మండలం లొద్దభద్ర సచివా లయంలో కొత్త ఫించన్లను ఎంపీడీవో ఎన్.రమేష్ నాయుడు చేతులమీదుగా బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ మాధవరావు, సచివాలయం కన్వీనర్లు కుప్పిల తులసీ, వైకుంఠరావు, మండల విస్తరణ అధికారి మెట్ట వైకుంఠరావు, కార్యదర్శి సద్గుణనా యుడు, జీనగ రాంనరేష్, లండ జోగారావు, కొత్తప ల్లి చిన్నాచారి, వల్లభయి శశిభూషన్, రాకేష్, ఫ్రాన్సెస్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో పండగ వాతావరణం నెల కొందని పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వర రావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు, సీనియర్ నాయకుడు బమ్మిడి మోహన్‌రావులు అన్నారు. వజ్రపుకొత్తూరులో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయం, నగరంపల్లి, కిడిసిం గిలో పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇరోతు హేమంత్, కదం బాల విగ్నేష్, జోగారావు, మామిడి గోపి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని కురుడు పంచాయతీ పాకివలసలో ఎంపీటీసీ చుక్క లోకనాథం లబ్ధిదా రులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రొక్కం ఆదిబాబు, దండాసి సింహా చలం, తోట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో రమేష్‌నాయుడు తదితరులు



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ లోకనాథం

విద్యకు ప్రభుత్వం పెద్దపీట

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సోంపేట: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్ తదితరులు

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని మాకన్నపురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో 8 వతరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు బుధవారం పం పిణీ చేశారు. ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను



కాశీబుగ్గ: ట్యాబ్‌లతో విద్యార్థినులు

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, బూత్ కమిటీ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పార్టీ నాయకులు బి.సురేష్, ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మహాత్మా జ్యోతిబాపూలే ప్రభుత్వ రెసిడెన్సియల్ పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ కార్య క్రమం చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూచి పూడి విద్యాధరరావు, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చేయూత

కాశీబుగ్గ: పలాస మండలం సిరిపురం గిరిజన గ్రామంలో పదిమంది గిరిజన యువకులు పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చారు. దీంతో వీరికి డీసీసీబీ సహకారంతో ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం మం జూరైంది. మంజూరైన రూ.13.50 లక్షల చెక్కును మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు యువకులకు పలాసలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. వందలాది గిరిజన రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరేలా పది మందితో గిరిజన బోర్డు ఏర్పాటు చేశామన్నారు. గిరిజన యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. కార్య



చెక్కు అందజేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

క్రమంలో పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకట రావు, వైస్ ఎంపీపీ సవర దాలమ్మ, లొత్తూరు సర్పం చ్ సవర మోహన్‌రావు, నాయకులు లక్ష్మణరావు, సోమేష్, రమేష్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి



రైతులకు పంటలు గురించి వివరిస్తున్న అధికారులు

టెక్కలి రూరల్: ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదా యంతో పాటు ఆరోగ్యం లభిస్తుందని ప్రకృతి వ్యవ సాయం రీజనల్ టెక్నికల్ అధికారి హేమసుందర్ అన్నారు. మండలంలోని చాకిపల్లి గ్రామంలో ప్రకృ తి వ్యవసాయ క్షేత్రాలను బుధవారం ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన పంటలకు అధిక దిగుబడి వస్తుందని, తద్వారా ఆదాయం మెరుగవుతుందని పేర్కొన్నారు. అంతే కాకుండా ఆ పంటలు తినేవారికి ఆరోగ్య సమస్యలు రాకుండా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎస్‌డీపీ సింహాచలం, షణ్ముఖరావు, బాలకృష్ణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

సోంపేట: మండలంలోని ఇస్కలపాలేం గ్రామం లో సంక్రాంతి సందర్భంగా ఈనెల 15వ తేదీన జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలి యజేశారు. నిరుద్యోగులు, విద్యార్థులు ఈ పోటీ లకు అర్హులని పేర్కొన్నారు. ప్రథమ బహుమతి రూ.7,500, ద్వితీయ బహుమతి రూ.5,000, తృ తీయ బహుమతి రూ.3,500, నాలుగు, ఐదు స్థానాలకు రూ.1000 చొప్పున అందజేయను న్నట్లు వెల్లడించారు. వీటితో పాటు జ్ఞాపికలు బహుకరించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 12వ తేదీలోగా 72870 03875, 63021 85843, 99085 30825 నంబర్లను సం ప్రదించాలని కోరారు.

పెద్ద కొజ్జిరియాలో...

కంచిలి: స్వామి వివేకానంద జయంతి సంద ర్భంగా మండలంలోని పెద్దకొజ్జిరియా గ్రామం లో ఈనెల 12వ తేదీన జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు స్థానిక వివేకానం ద యూత్ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసింది. పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, ప్రతీ టీములో నలుగురు సభ్యులు ఉండాలని, వయస్సుతో నిమిత్తం లేదని, భో జన సదుపాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.8,116లు, ద్వితీయ బహుమతిగా రూ.5,116లు, తృతీయ బహుమతిగా రూ.3,116లు మొమెంటోలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలను 90109 02091, 98665 81937 నంబర్లను సంప్రదిం చాలని సూచించారు.

భువనేశ్వర్ వెళ్లి పింఛన్ అందజేత

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని మశాఖపురం గ్రామానికి చెందిన మద్ది లక్ష్మమ్మ కొంతకాలంగా కిడ్నీవ్యాధితో బాధప డుతూ భువనేశ్వర్‌లో



లక్ష్మమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ భాస్కరరావు

చికిత్స పొందుతోంది. దీంతో జనవరి నెల పిం ఛన్‌ను వలంటీర్ డి.భాస్కరరావురెడ్డి భువనే శ్వర్ వెళ్లి బంధువుల ఇంట్లో ఉన్న లక్ష్మమ్మకు బుధవారం అందజేశారు. ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మంత్రి సీదిరికి వినతిపత్రం అందజేత

కంచిలి: ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రి యను వేగవంతం చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరా జ్‌లు కోరారు. ఈ మేరకు పలాసలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. వాతావరణం సహకరించకపో వడంతో ధాన్యాన్ని నిల్వ ఉంచుకునే సదుపాయం లేక రైతులు ఆందోళన చెందుతున్నారని మంత్రి దృ ష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందించి



మంత్రి అప్పలరాజుకు నూతన సంవత్సర శుభా కాంక్షలు చెబుతున్న పిరియా విజయ, సాయిరాజ్

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సత్వర చర్యలు చేపడ తామని హామీ ఇచ్చారు.

గడప గడపలో సంతోషాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కర్తలిపాలేంలో గడప గడపకూ మన ప్రభుత్వం



ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న పిరియా విజయ తదితరులు

సోంపేట: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండ లంలోని కర్తలిపాలేం సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇం టికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న మేలును తెలియజేశారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలియజేశారు. అర్హులైనవారికి సం క్షేమ పథకాలు అందకపోతే సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్ర సాద్ రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మాన దాస్, పైల దేవదాస్ రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ పొందూరు గున్నయ్య, పార్టీ నాయకులు వినోద్‌కుమార్ పండా, సకలాబత్తుల హరీష్, అమర లోకనాథం, సరపల కిరణ్, బీన ఢిల్లీ రావు, మర్ల శంకరరావు, దుమ్ము ఢిల్లీరావు తది తరులు పాల్గొన్నారు.

'భూగర్భ జలాలు పెంపొందించాలి'

మందస: భూగర్భ జలాలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేజర్ పంచాయతీ మందస, జిల్లుండ సర్పంచ్‌లు చెరుకుపల్లి యల్లమ్మ, చింతాడ శ్రీకావ్య, జేజేఎం టీమ్ లీడర్ జె.వెంకటరమణ అన్నారు. ఆయా గ్రామాల్లో బుధవారం జరిగిన గ్రామసభల్లో వారు మాట్లా డుతూ ప్రతీ ఇంటికీ తాగునీరు అందించేందుకు కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్ ప్రోగ్రామ్ చేపట్టాయన్నారు. 2024 డిసెంబర్ నాటికి దేశం లోని అన్ని గ్రామాలకు కుళాయిల ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఇంకుడు గుం తలు ఏర్పాటు చేసి భూగర్భ జలవనరులను పెం పొందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గిన్ని తిరుపతి



మాట్లాడుతున్న మందస సర్పంచ్ యల్లమ్మ

రెడ్డి, సీహెచ్ లక్ష్మణమూర్తి, జీనగ బైరాగి, మట్ట ఆనందరావు, ఈవో ఏవీ సత్యనారాయణ, బమ్మిడి నవీన్‌కుమార్, ఎంపీటీసీ దువ్వు గౌరమ్మ, వైస్ సర్పంచ్ జీనగ బైరాగి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శం సావిత్రీబాయి పూలే



మాట్లాడుతున్న వక్తలు

మందస: నేటి మహిళలకు ఆదర్శనీయురాలు సావిత్రీ బాయి పూలే అని వక్తలు అన్నారు. మండలంలోని హరిపురంలో సావిత్రీబాయి పూలే జయంతి వారో త్సవాలు యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సావిత్రీబాయి తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి కుల, మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించారన్నారు. మహిళలను చైతన్యపరచడానికి మహిళా సేవామండల్, బహుజనులకు అనేక పాఠశా లలను ఏర్పాటు, సమసమాజ స్థాపనకు ఎంతో కృషి చేశారన్నారు. స్త్రీల హక్కులకై పోరాడిన ప్రథమ ఉపా ధ్యాయిని సావిత్రిబాయి అని, నేటి సమాజానికి ఆద ర్శప్రాయురాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వై.అరుణశ్రీ, పి.సుధారాణి, ఎన్.తారకేశ్వరరావు, యూటీఎఫ్ నాయకులు రాజాన పరమేశ్వరరావు, గుంట కేశవరావు, పి.కొండలరావు, కె.మాధవరావు, జయరాంమాలి, దాసరి ఈశ్వరరావు, అపోటా నాయకులు అరుణ్‌కుమార్‌పాఢి, భాగ్యలక్ష్మి, జె.సోమేశ్వరరావు, లక్ష్మణరావు, చంద్రశేఖర్, కేజీబీవీ ఎస్‌ఓ కె.భారతి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్య పరిష్కారం

కంచిలి: మండలానికి చెందిన పలువురు రైతుల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో మిల్లు వద్ద అన్ లోడిం గ్ ఆలస్యమవుతోందని రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి స్పందిం చారు. బుధవారం మధ్యాహ్నం ఈ సమస్య ఉత్ప న్నమైందని సమాచారం అందిన వెంటనే సోంపేట శ్రీవేంకట బాలాజీ మోడ్రన్ రైస్ మిల్లు వద్దకు చేరు కొని, రైతుల సమస్యను తెలుసుకున్నారు. వెంటనే అధికారులు, మిల్లు యాజమాన్యంతో చర్చించి, సమస్యను పరిష్కరించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



మిల్లు వద్ద రైతులకు మాట్లాడుతున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

సంక్షిప్తంగా...

కొత్త పింఛన్ల పంపిణీ నేడు

కంచిలి: మండలానికి జనవరిలో మంజూరైన 335 కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఉదయం 10 గంటలకు చేపట్టనున్నట్లు ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలి యజేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎ స్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌ల చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

అనాథ దత్తత

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన అనాథ మహిళ నౌపడ మహాలక్ష్మి ని అదే గ్రామానికి చెందిన సత్యసాయి సేవా సమితి సభ్యులు దత్తత తీసుకున్నారు. బుధవారం సేవాసమితి సభ్యులు ఆమెను గ్రామ పెద్దల సమ క్షంలో జీవితకాలం తమ సంస్థ పెంచి పోషిస్తుందని తెలియజేశారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

కోటబొమ్మాళి: మండలంలోని సరియాపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ భవనాన్ని సర్పంచ్ పిట్ట భారతి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, అం గన్‌వాడీ కార్యకర్త ద్రాక్షాయణి, వైస్ సర్పంచ్ లలిత, వార్డు మెంబర్లు జనార్దనరావు, లక్ష్మీ పాల్గొన్నారు.

పారా అథ్లెటిక్స్ పోటీలకు ఆహ్వానం

కాశీబుగ్గ: రాష్ట్రస్థాయి సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీలకు పలాస ప్రభుత్వ క్రీడా మైదానంలో ఈనెల 7న ఎంపికలు జరగనున్నాయని జిల్లా పారా అథ్లెటిక్స్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు టి.రాము, డి.అచ్చుతరావు, కార్యనిర్వాహక కార్యదర్శి పి.తవిటయ్యలు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 5వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మూడు విభాగాల్లో ఈనెల 11న విశాఖలో రాష్ట్రస్థాయి పోటీలు జరగను న్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 93813 68209, 63029 09518 నంబర్లను సంప్రదిం చాలని సూచించారు.

'రైతులకు ఇబ్బంది కలిగించొద్దు'



మిల్లు యజమానులతో మాట్లాడుతున్న జేసీ నవీన్

సోంపేట: ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని జేసీ నవీన్ స్పష్టం చేశారు. మండ లంలోని సత్యనారాయణ, శివబాలజీ ధాన్యం మిల్లుల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లు యజమాను లతో మాట్లాడి అర్ధరాత్రి వరకు అన్‌లోడ్ చేయించా లన్నారు. ధాన్యం సేకరణ తీరుపై నిరంతరం దృష్టి సారించాలని తహసీల్దార్ ఎస్.రమేష్, వ్యవసాయా ధికారి బి.నర్సింహమూర్తికి సూచించారు.

తొలగింపు చర్యలపై నిరసన

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి మారుతీనగర్‌లో కారుషెడ్డు, గోడను మున్సిపల్ అధికారులు బుధవారం తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే తమ స్థలంలో నిర్మించుకుం టే ఎలా తొలగిస్తారని హరీష్‌కుమార్ అనే వ్యక్తి తన భార్యతో కలిసి నిరసన తెలిపారు. స్థలం మున్సి పాలిటీకి చెందినదని అధికారులు చెప్పగా, బాధి తులు కోర్టు ఆర్డర్ తీసుకున్నామని, రెవెన్యూ అధా రాలు, మున్సిపల్ పన్ను చెల్లిస్తున్నామని పేర్కొం టూ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై ఇన్‌చార్జి కమిషనర్‌ను సంప్రదించగా ఆయన వివరణ ఇవ్వలేదు.

బాధ్యతల స్వీకరణ

ఇచ్ఛాపురం: స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రాజాన ఈశ్వరచంద్ర ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీక రించారు. ఆయనకు సీఐ కార్యాలయంలో పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు. ఈయన ఇదివరకు శ్రీకాకుళం టూ టౌన్ సర్కిల్‌లో సీఐగా విధులు నిర్వహించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహిం చిన సీఐ డీవీవీ సతీష్‌కుమార్ బదిలీపై దిశ ఉమెన్ పోలీసుస్టేషన్‌కి వెళ్లారు.

ఫ్యామిలీ డాక్టర్ వినియోగించుకోండి

కోటబొమ్మాళి: ప్రతినెలా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వినియోగించుకో వాలని 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కె.ప్రదీప్ సూచిం చారు. స్థానిక మహసామెబ్‌పేటలో కొత్తపల్లి పీహె చ్‌సీ డాక్టర్ ఎన్.వరుణ్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.